జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏరియా/నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 14 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 322 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజీ రా.2.00 వరకు తదుపరి శకుని

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# కనకమామిడిలో ఉద్రిక్తత..
# పేదల ఇండ్ల కూల్చివేత యత్నంపై ఆందోళన

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం





**మొయినాబాద్ :జూన్ 13 ( ప్రజా జ్యోతి)**



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో పేదల ఇండ్ల కూల్చివేత యత్నం ఉద్రిక్తతకు దారితీసింది. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా అధికారులు కూల్చివేతలకు సిద్ధమవుతున్నారంటూ బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్. రత్నం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేదల ఇండ్లపై చర్యలు తీసుకుంటూ, కోట్ల రూపాయల విలువ చేసే భూముల కబ్జాలపై అధికారులు స్పందించడం లేదని ఆయన విమర్శించారు. అధికారుల చర్యలతో మనస్తాపానికి గురైన కొందరు బాధితులు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా, స్థానికులు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పినట్లు సమాచారం. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం ఆర్డీఓతో ఫోన్‌లో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, ఎలాంటి ఎకపక్ష చర్యలకు పాల్పడకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. రహదారి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలంటే అందరికీ ఒకే న్యాయం జరగాలని, ఎంపిక చేసిన కొందరిపైనే చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. పేదల కన్నీటి శాపం మంచిది కాదని, నిరుపేదలపై అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని కే.ఎస్. రత్నం భరోసా ఇచ్చారు. గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనతో కనకమామిడి గ్రామంలో రాజకీయ, సామాజిక చర్చలు జోరందుకోగా, అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# రాజ్‌నాథ్ సింగ్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

## మేధావులు, బీజేపీ శ్రేణులు, ప్రజలకు ధన్యవాదాలు : బానుక నర్మద మల్లిఖార్జున్




**బోయిన్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి):**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి గౌరవనీయులు రాజ్‌నాథ్ సింగ్ కంటోన్మెంట్ పర్యటన సందర్భంగా నిర్వహించిన మేధావుల సభను ఘన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సభ విజయవంతం కావడంలో మేధావులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా, యువ మోర్చా సభ్యులు, మీడియా ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున హాజరైన ప్రజల సహకారం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి లభించిన విశేష స్పందన, ఆదరణ, ఆశీర్వాదం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న అపార విశ్వాసానికి నిదర్శనమని ఆమె అన్నారు. మీ అందరి సహకారం, సమష్టి కృషి వల్లే ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, దేశాభివృద్ధి, తెలంగాణ అభ్యున్నతి కోసం అందరూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# అల్వాల్‌లో విషాదం.. కరెంట్ షాక్‌తో తండ్రి, కూతురు మృతి





**అల్వాల్, జూన్ 13 (ప్రజా జ్యోతి):**

అల్వాల్ పరిధిలోని టెలికం కాలనీలో శనివారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ తీగల కారణంగా కరెంట్ షాక్‌కు గురై తండ్రి, కూతురు మృతి చెందడంతో కాలనీలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు, స్థానికుల సమాచారం ప్రకారం.. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఓ చెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడింది. దీంతో విద్యుత్ వైర్లు నేలపైకి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. టెలికం కాలనీలో నివాసముంటున్న సందీప్ (45), ఆయన కుమార్తె రితిక (16) తమ కారును అక్కడి నుంచి తరలించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో కారుకు లేదా సమీపంలోని విద్యుత్ తీగలకు అనుకోకుండా తాకడంతో ఇద్దరూ తీవ్ర విద్యుత్ షాక్‌కు గురయ్యారు. స్థానికులు గమనించి సహాయం చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే వారు మృతి చెందినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడంతో టెలికం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వర్షాల అనంతరం ప్రమాదకరంగా మారే విద్యుత్ తీగలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బండలేమూరు చెన్నారెడ్డిగూడా

# చౌరస్తాలో ధర్నా

- ఆరుట్ల నుంచి చెన్నారెడ్డిగూడ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి
- సర్పంచులు విజయ వెంకటేష్ శ్రీనివాస్ నాయక్
- దాదాపు రెండు గంటల పాటు నిలిచిపోయిన వాహనాలు
- అతుకులు గతుకులతో తరచూ ప్రమాదాలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు



# ప్రజా సేవ కోసం ఒకే విధానాన్ని అమలు చేద్దాం

-అభివృద్ధిలో మనమే నెంబర్ వన్
-సర్పంచు పదవికే వన్నె తీసుకురావాలి
-సర్పంచుల శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు జూన్ 13 ప్రజా జ్యోతి :-** ప్రజాసేవ కోసం అందరూ సర్పంచ్ లు బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు నాయకులకు సూచి సూచించారు.శనివారం రోజు తాండూర్ పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (ఆర్.జి.పి.ఆర్. ఎస్ )పై కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సర్పంచ్ల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులలో ఆదర్శవంతంగా నిలిచామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు తెచ్చిందని గుర్తు చేశారు. అంతే కాదు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది, తెలంగాణ ఇచ్చింది కూడ కాంగ్రెస్ పార్టీ అని దీమా వ్యక్తం చేశారు. దేశానికి గాంధీ కుటుంబం ఎంతో సేవ చేసిందని హితవ్ పలికారు.
కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం అమలుచేసి ఎంతో మంది పేదలకు మేలు చేస్తే
కేంద్రంలోని బీజేపీ సర్కార్ 12 ఏండ్ల పాలనలో పేదల పొట్టకొట్టి పెద్దలకు మాత్రమే మేలు చేస్తుందన్నారు.
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని చెప్పారు.ప్రస్తుతం గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విదంగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. గత రెండున్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధికి మీరే ప్రత్యేక సాక్షులు అన్నారు.ఈ రోజుల్లో సర్పంచ్ గా గెలవడం చాలా కష్టంగా మారిందన్నారు.
పదవి అనేది ఆభరణం కాదు, పదవి అనేది ఒక బాధ్యత అనేది గుర్తెరిగి ప్రజలకు సేవ చేసి ఆదర్శవంతంగా నిలవలన్నారు. సర్పంచ్ గా అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి అవకాశం ఇచ్చారు, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోండి. నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో నా పూర్తి సహకారం మీకు ఉంటుందన్నారు.మాట, నడవడిక, మర్యాద, పనితనంతోనే ప్రజలు మిమ్మల్ని గౌరవిస్తారని సూచించారు. గ్రామాల్లో ఇంకా అభివృద్ధి పనులు చేద్దామని పిలుపు నిచ్చారు.ఏమైనా తెలువని విషయాలు ఉన్న, అభివృద్ధి పనుల విషయాలున్న నేను తాండూరు క్యాంప్ కార్యాలయంలో వారానికి 3 నుంచి 4 రోజులు అందుబాటులో ఉంటా అన్ని వేళల సహాయ సహకారాలు ఇస్తానన్నారు.ఎమర్జెన్సీ ఉన్నప్పుడు హాస్పిటల్ ఐన, పోలీస్ స్టేషన్ ఐన, ఇంకేదైనా ఉంటే నాకే నేరుగా ఫోన్ చేయొచ్చు అన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, అర్ జి పిఆర్ ఎస్ ఇంచార్జి సుభాష్ గారు, ట్రైనర్స్ రాము,సతీష్, జాఫర్, కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మహిపాల్ రెడ్డి, మహిపాల్, రాజవర్ధన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

# జాంబవంతుని గుడి స్థలాన్ని కాపాడుకుంటాం. దళిత సంఘాల నాయకుల హెచ్చరిక.




**కుత్బుల్లాపూర్ జూన్ 13(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట లో నెలకొన్న జాంబవంతుని గుడి స్థలాన్ని కబ్జా చేయడాన్ని ఖండిస్తూ వెంటనే ఆ కబ్జా నుండి ఆ స్థలాన్ని కాపాడుకోవాలని నేడు దళిత సంఘాల నాయకులు సమావేశమై తీర్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట లో వెలిసిన జాంబవంతుని గుడి స్థలంలో కొందరు స్థలాన్ని అమ్ముకొని అక్కడి నిర్మాణాలను ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ ఆ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని నిన్న కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని గతంలో కూడా ఇదే స్థలంపై అక్రమ నిర్మాణాలు ఏర్పడితే రెవెన్యూ అధికారులు కూల్చివేశారని కానీ మళ్ళీ మళ్ళీ ఆ నిర్మాణాలు ఏర్పడుతున్నాయని కాబట్టి మరోసారి అలాంటి నిర్మాణాలు ఏర్పడకుండా దళిత సంఘాల నాయకులందరూ ఐక్యమై పోరాడుతామని అన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జాంబవంతుని గుడి స్థలం అమ్ముకోవడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారి పైన కూడా కేసులు పెడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దొరవి బాబు, రాములు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు అల్వాల భాస్కర్, ఆర్టీసీ బాబు, ముఖేష్, రమేష్,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్ సిబ్బందికి ట్రాఫిక్ అవగాహన

## "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో రహదారి భద్రతపై పోలీసుల సూచనలు







**బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి) :** రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ అలైవ్ (అరైవ్ అలైవ్)" కార్యక్రమంలో భాగంగా బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో టాటా మోటార్స్, బేగంపేట్ సిబ్బందికి ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.అతివేగం వల్ల జరిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కారులో సీటు బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, లేన్ డిసిప్లిన్ ప్రాముఖ్యత తదితర అంశాలపై సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన త్రిముల్గెర్రీ ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను క్రమశిక్షణతో పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులుగా మారి ఇతరులకు కూడా ట్రాఫిక్ భద్రతపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో త్రిముల్గెర్రీ ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ పి. రమణయ్య, టాటా మోటార్స్ బేగంపేట్ మేనేజర్ ఎం.డి. సాదిక్, లా అండ్ ఆర్డర్ బేగంపేట్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నగరంలో రహదారి భద్రతా సంస్కృతిని పెంపొందించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

--రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
శంషాబాద్ రాళ్ళగూడకు చెందిన బాబమ్మకు 2.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ రాళ్ళగూడకు చెందిన చిర్ల బాబమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 2.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తో కలిసి శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మరో రూపం డాక్టర్ సంపత్ కుమార్

**166వ సారి రక్తదానం.**



**బషీరాబాద్ జూన్ 13 ప్రజాజ్యోతి** తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ ఆయన 166వ సారి రక్తదానం చేశారు.బషీరాబాద్ మండలానికి చెందిన ఆక్తర్ భాను అనే మహిళకు అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ వెంటనే స్పందించి, అరక్షణం కూడా ఆలోచించకుండా తన రక్తాన్ని దానం చేశారు. సొంతవాళ్లు కూడా రక్తం ఇవ్వడానికి వెనుకాడే ఈ రోజుల్లో, అడిగిన వెంటనే ముందుకు వచ్చి ప్రాణదాతగా నిలిచిన డాక్టర్ సంపత్ కుమార్‌పై తాండూర్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం తాండూర్ ప్రజలకే కాకుండా, చుట్టుపక్కల నియోజకవర్గాల ప్రజలకు కూడా అత్యవసర సమయాల్లో తన రక్తాన్ని అందించి ఆదుకుంటున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.ఇంతటి మంచి మనసున్న మానవతావాది డాక్టర్ సంపత్ కుమార్‌కు ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అభిమానులు, ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ జూన్ 13 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామానికి చెందిన బోయిని కర్రెప్ప మరణించడం ఇట్టి సమాచారం తెలిసిన వెంటనే సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, క్యాద్గిరా గ్రామంలో కర్రెప్ప పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# గ్రామైక్య సంఘాల రికార్డులు ఆడిట్

**రికార్డులు, బ్యాంకు ఖాతాలు పరిశీలన**



**దౌల్తాబాద్ జూన్,(ప్రజాజ్యోతి): 13 :** దౌల్తాబాద్ మండలం లోని గ్రామైక్య సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుతోపాటు ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, స్త్రీనిధి పథకాల అమలు 2025-26 ఆర్థిక సంవత్సరనికి గాను ఆడిటర్లు ఆడిట్ నిర్వహించారు, గ్రామైక్య సంఘాల ద్వారా సభ్యుల బ్యాంకు ఖాతాలకు ఎంత మొత్తాలు జమ అయ్యాయి, ఏ పథకం కింద ఏ బ్యాంకుకు నిధులు జమ అయ్యాయనే వివరాలతోపాటు అన్ని రకాల బ్యాంకు లావాదేవీలను ఆడిట్ బృందం సభ్యులు సిఏ గణపతి సింగ్, సీఏ సునీల్ బుద్కే వార్ బృందం శనివారం దౌల్తాబాద్ మండల కార్యాలయంలో తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఏపీఎం వెంకన్న, సీసీలు రామకృష్ణ,బాలరాజు, రాజు జయమ్మ విఓఏ లు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఎల్ఏ (బి ఎల్ ఏ)ల అవగాహన మరియు శిక్షణ సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ సాయి రెడ్డి గార్డెన్స్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన మరియు శిక్షణ సదస్సుకు కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ బిఎల్ఏ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల (బి ఎల్ ఏ) పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను, ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ శిక్షణ సదస్సులో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ గారు మరియు మున్సిపల్ చైర్మన్ సుహాసిని గారు మార్కెట్ కమిటీ చైర్మనలు, సర్పంచ్ లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

# మంచాలలో వీధి నాటకానికి విశేష స్పందన



**ఇబ్రాహీం పట్నం జూన్ 13 ప్రజాజ్యోతి:** మంచాలలో వేసిన వీధి నాటకానికి ప్రజల వద్ద నుంచి విశేష స్పందన వచ్చిందని భజన మండలి అన్నారు. రంగారెడ్డి జిల్లా, మంచాల మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ నల్ల చక్రవర్తి వీదినాటకం గత మూడు రోజులుగా ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో కళలు కనుమరుగవుతున్న తరుణంలో ఈలాంటి వీదినాటకం వేయడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నాటకం తిలకించడానికి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భజన భక్తులు, గ్రామ సర్పంచ్, ఉప్ప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు..

# గచ్చిబౌలి ఇందిరా నగర్ లో నెలకొన్న డ్రైనేజ్ నాలా సమస్యపై పర్యటన

–బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏళ్లు గడుస్తున్న సమస్య మారటం లేదని ,పరిష్కార మార్గం చూపట్లేదని,తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేసిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. శనివారం లింగంపల్లి డివిజన్, గచ్చిబౌలి గ్రామం,ఇందిరా నగర్ లో గత ఎన్నో సంవత్సరాలుగా నాలా,డ్రైనేజ్ సమస్య వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అంజయ్య నగర్ నుండి వచ్చే నాలా ను రాడిసన్ హోటల్ వద్ద కలుపగా సమస్య తీవ్రమై మొన్న పడిన వానకు గచ్చిబౌలి గ్రామం అంతా మురుగు నీటిమయమవుతుందని స్థానిక ప్రజలు తెలియజేయగా వెళ్లి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరా నగర్ లో నాలా, డ్రైనేజీ సమస్య గతం లో ఎన్నో సంవత్సరాలుగా ఉందని,అనేక సార్లు పర్యటించి జీహెచ్ఎంసీ కార్యాలయం లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని,అంజయ్య నగర్ నాలా పి.జె.ఆర్ నగర్ వైపు వెళ్ళదని,కానీ అధికారులు రాడిసన్ హోటల్ వద్ద గచ్చిబౌలి గ్రామం మీదుగా వెళ్ళే నాలా లో కలపడం జరిగిందని,గతంలోనే సమస్య ఉన్న నాలా లో కలిపితే ఉన్న సమస్య తగ్గకపోగా పెద్దదిగా మారుతుందని ఆలోచన లేకుండా పనులు చేస్తున్నారని,ఏళ్లు గడుస్తున్న సమస్య మారలేదని,శాశ్వత పరిష్కార మార్గం చూపకపోగా,కొత్త సమస్యను తెచ్చిపెట్టినట్లుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు తీరుకు ఇదే నిదర్శనమని ఎద్దేవా చేశారు,ఈ ప్రాంతంలో హాస్టల్స్ పెరిగాయి, ఇల్లు పెరిగాయి,నాలా ను పెద్దదిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు చేయిస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేసే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, నాయకులు ఓబుల్ రెడ్డి, మఖన్ సింగ్,నరసింహ,మహేందర్ యాదవ్, శశాంక్,రోహిత్, జై హింద్,మధు,రాఘవ చారి, రఘునాథ్,సుబ్రమణ్యం,దినేష్, రాము,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సంస్కృతిక కార్యక్రమాలు కర్ణాటక గాత్ర కచేరి




**శేరిలింగంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మనోజ మాధురి బృందం కర్ణాటక గాత్ర కచేరి అలరించింది. సిద్ధివినాయకం, గోపాల పాహిమాం, దేవర్ణమా,బృందావన తిల్లాన అంశాలను ఆలపించారు.స్వాతి రెడ్డి శశిహాయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.రాజేశ్వరి అష్టకం,హిందోళ తిల్లాన, శ్రీహరి స్తోత్రం, ధనుశ్రీ తిల్లాన,అన్నమాచార్య కీర్తన,గణేశా పంచరత్న, పుష్పాంజలి,నటన మనోహర మొదలైన అంశాలను కళాకారులూ నామస్వి, లౌక్య, జాన్విక, హంవీక,వీణ, వైష్ణవి,శ్రీకరీ, గమన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.విక్రమ్ కుమార్,ఎడిటర్ ఇన్ చీఫ్ ది డాన్స్ ఇండియా మ్యాగజిన్, డాక్టర్ కళా కృష్ణ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# కళ్యాణ్ పూరి కమ్యూనిటీ హాల్ కు మహర్దశ

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్, జూన్ 13,(ప్రజా జ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నూతన కమ్యూనిటీ హాల్ భవనం గురించి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కు అభ్యర్థన చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా శనివారం మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కళ్యాణ్ పూరి కమ్యూనిటీ హాల్ ని అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థల పరిశీలన చేసి కమ్యూనిటీ హాల్ కొరకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులను కోరడం జరిగింది. అనంతరం రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ కళ్యాణ్పూరి వెల్ఫేర్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే సహకారంతో నూతన కమిటీ హాల్ భవన నిర్మాణం కోసం నిధులు వెచ్చించి నూతన భవన నిర్మాణం త్వరలో ఏర్పాటు చేస్తామని దాంతో భాగంగా పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో స్పోర్ట్స్ కి సంబంధించిన మినీ ఇండోర్ స్టేడియాన్ని కూడా ఏర్పాటు చేస్తామని వారు తెలపడం జరిగింది. కార్యక్రమం లో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివ రామరాజు ప్రధాన కార్యదర్శి వికాస్, సభ్యులు గణేష్, మాసూమ్, మాధవి రెడ్డి, అశ్వక్ అహ్మద్ సూర్యప్రకాశ్, అబ్దుల్లా మొదలగువారు పాల్గొన్నారు

# ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియలో యూనియన్లకు సముచిత ప్రాధాన్యం

పారదర్శకంగా వెరిఫికేషన్.. గుర్తింపు పొందిన సంఘాలకు కమిటీల్లో స్థానం

జేబీఎస్‌లో విలీన

విధానాలపై వివరించిన ఈడీ అంచూరి శ్రీధర్, ఆర్ఎం సుచరిత



**బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి) :** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వంలో విలీన ప్రక్రియను పారదర్శకంగా, ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడే విధంగా అమలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు జూబ్లీ బస్ స్టేషన్‌లోని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో విలీన ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలపై విస్తృతంగా చర్చించారు.గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అంచూరి శ్రీధర్, సికింద్రాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ సుచరిత విలీన విధానంపై వివరాలు వెల్లడించారు. విలీన ప్రక్రియలో ఉద్యోగ సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు.యూనియన్ వెరిఫికేషన్ ద్వారా గుర్తింపు పొందిన (రికగ్నైజ్డ్) సంఘాలను సంబంధిత కమిటీల్లో సభ్యులుగా చేర్చి, విలీన ప్రక్రియలో భాగస్వామ్యం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాల నుంచి వచ్చే సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.విలీన ప్రక్రియలో భాగంగా యూనియన్ వెరిఫికేషన్ నిర్వహించేందుకు ఇప్పటికే కార్మిక శాఖకు లేఖలు పంపినట్లు వెల్లడించారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా ఆర్టీసీ అధికారులు, పర్యవేక్షకులు అన్ని చర్యలు చేపడతారని స్పష్టం చేశారు.గుర్తింపు పొందిన యూనియన్లకు కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించి, వారి సూచనల మేరకు ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విలీన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ దిశగా ఆర్టీసీ అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.

# వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు



**శేరిలింగంపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శనివారం కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు,సిబ్బంది రోడ్లపై ప్రత్యేకంగా విధులు నిర్వర్తిస్తున్నారు.ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సజావుగా సాగేలా చర్యలు చేపడుతున్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ,వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అండగా నిలుస్తున్నారు.వర్షపు నీటితో నిండిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా సూచనలు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు అన్ని పోలీసు యంత్రాంగాలు అప్రమత్తంగా పనిచేస్తున్నాయి. ప్రజలు కూడా అవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబురుస్తాన్ నూతన కమిటీ



**ఉప్పల్, జూన్ 13, ( ప్రజా జ్యోతి ) :** శనివారం హబ్సిగూడ డివిజన్ లో ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం సోదరుల ఖబురుస్తాన్ కమిటీ, నూతంగా ఎన్నికైన సభ్యులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి ,కాలేరు జై నవీన్ ల ఆధ్వర్యంలో సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖబరస్తాన్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కోరారు. ముఖ్యంగా ఖబరస్తాన్ ఆధునీకరణ, నీటి సౌకర్యం వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఆ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి జహురుద్దీన్ ఉపాధ్యక్షుడు యాకూబ్ షరీఫ్ ప్రధాన కార్యదర్శి ఎం డి రఫిక్ కార్యనిర్వహణ సభ్యుడు ఎండి హుస్సేన్ పాషా, ఖాజా కుతుబుద్దీన్, షేక్ కైసర్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ లో టీపీసీసీ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ శిక్షణ శిబిరం

హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రతి నిజమైన ఓటును కాపాడాలని కాంగ్రెస్ నేతల పిలుపు



**కొత్తూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ – ాజూవఎఝుశ్రీ ×త్వఅంఱజవ =వజఱంఱశీఅ)పై బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) భారీ స్థాయిలో అవగాహన మరియు శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రసంగించారు.ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, ఓటర్ల జాబితా ఖచ్చితంగా, పారదర్శకంగా ఉండడం మరియు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఉండేలా పార్టీ కార్యకర్తలకు అవసరమైన అవగాహన,నైపుణ్యాలను అందించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్ హిల్స్‌లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూన్ 13,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని కురుమనగర్, ఉప్పల్ హిల్స్ కాలనీల్లో రూ.2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్,రజిత పరమేశ్వర్ రెడ్డి,కాలనీ వాసుల తో కలిసి శనివారం పరిశీలించారు, రూ.79 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, రూ.1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు కోరిన వెంటనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయిస్తానని రజిత గారు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ రజిత, నాణ్యతలో రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు, రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, “రేవంతన్న ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. ఉప్పల్ ప్రజల కష్టం తీర్చడమే మా లక్ష్యం. వర్షాకాలంలో నీరు నిలవకుండా డ్రైనేజీ, గుంతలు లేని రోడ్ల కోసమే ఈ నిధులు. ఇది ఇందిరమ్మ రాజ్యం, ఇది ప్రజా పాలన” అని అన్నారు,

ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గోవింద్ కుమార్ స్వామి, పి. రామచందర్, గోవిందు, టి. మల్లేష్, ఎం. సుధాకర్ రెడ్డి, అక్కు రవి, టి. శ్రీనివాస్ రెడ్డి, పెంచలయ్య, సుబ్బారెడ్డి, సంధ్య, రాజయ్య గౌడ్, రాజు, నరేందర్, నాంపల్లి వెంకన్న, సిహెచ్ రమేష్, పి. నరేష్, సాయి, వెంకటేష్, సంపత్, రాజు, హరీష్, ఉపేందర్, ఎస్. రామస్వామి, ఎం. రాములు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బండలేమూరు చెన్నారెడ్డిగూడా చౌరస్తాలో ధర్నా





**ఇబ్రహీంపట్నం జూన్ 13 ప్రజాజ్యోతి:**
ఆరుట్ల నుండి చెన్నారెడ్డిగూడ, బండలేము గ్రామాలకు వెళ్లే రహదారి అతుకులు గతుకులు ఉండడంతో తరచులు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ యొక్క రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలు ధర్నా చేపట్టడం జరిగిందని, విజయ వెంకటేష్, శ్రీనివాస్ నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో ఆరుట్ల నుంచి చెన్నారెడ్డి గూడా బండలేమూర్ గ్రామాలకు వెళ్లే రహదారి గుంతల మయమై అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రమాదాల బారిన పడుతున్నారని, ఈ రహదారిలో గతంలో రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి దుర్మరణం చెందాడని గ్రామస్తులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఇరు గ్రామాల సర్పంచులు పగడాల విజయ వెంకటేష్, పాత్రోత్ శ్రీనివాస్ నాయక్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున చెన్నారెడ్డి కూడా చౌరస్తా వద్ద చేరుకొని ధర్నా చేపట్టడం జరిగింది. దీంతో వాహనాలు దాదాపు రెండు గంటల పాటు నిలపడంతో, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. రెండు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో నిధులు మంజూరై ఉన్న, రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదని అన్నారు స్థానిక ఎమ్మెల్యే గత ఎన్నికలలో రోడ్డు విస్తరణ పనులు చేపడతానని హామీ ఇచ్చి మరిచారని ఆరోపణలు చేశారు. అధికారులు ఎమ్మెల్యే కలెక్టర్ స్పందించి వెంటనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రమాదాలను తగ్గించాలని ఎమ్మెల్యేను కోరారు. లేనియెడల జిల్లా కలెక్టరేటును ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని బండలేమూర్, చెన్నారెడ్డిగూడ సర్పంచులు విజయ వెంకటేష్ శ్రీనివాస్ నాయక్ హెచ్చరించారు.
బిఆర్ఎస్ నాయకులు బహుదూర్ మాట్లాడుతూ... బండలేమూర్ చెన్నారెడ్డి గూడ గ్రామాలకు వెళ్లే రహదారి అతుకులు గతుకులతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యే ఇరు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే భారీ ఎత్తున కలెక్టరేట్ను ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు.
బిఎస్పీ నాయకులు వంగల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ రెండు గ్రామాలు అభివృద్ధి నోచుకోలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే జరుగుతుందని ఆయన వాపోయారు. గత ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆరుట్ల నుంచి చెన్నారెడ్డిగూడ, బండలేమురు గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట విస్వరించి నేటికీ విస్తరణ పనులు చేపట్టకపోవడంతో ఇరు గ్రామాల ప్రజలు ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని వీకే ప్రసాద్ కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రెండు గ్రామాల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి.. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

. సర్వే నెంబర్లు 157/1, 57లో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

. రేపటి రిలే దీక్షకు ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వాలి : ఎంఆర్పీఎస్ నాయకులు



బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలం సర్వే నెంబర్ 157/1, బాలానగర్ మండలం సర్వే నెంబర్ 57 మధ్య ఉన్న భూములపై నెలకొన్న వివాదానికి సంబంధించి అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఎంఆర్పీఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ, ఇటుక గోపి మాదిగ డిమాండ్ చేశారు. 2023లో ఈ భూములు కబ్జాకు గురవుతున్నాయని తిరుమలగిరి మండల తహసీల్దార్కు ఫిర్యాదు చేయగా, రెండు మండలాల మధ్య సరిహద్దు వివాదం ఉందని, పలు కోర్టు కేసులు పెండింగ్లో ఉండటంతో పాటు స్టేటస్కో ఉత్తర్వులు అమలులో ఉన్నాయని, భూములకు రిజిస్ట్రేషన్లు చేయరాదని ఎండార్స్మెంట్ లేఖ ఇచ్చినట్లు తెలిపారు. ఇదే విషయంపై బాలానగర్ మండల తహసీల్దార్ కూడా సర్వే నెంబర్లలో బార్డర్ వివాదం ఉన్నట్లు లిఖితపూర్వకంగా తెలిపారని పేర్కొన్నారు. బాలానగర్ మండలం సర్వే నెంబర్ 57 ప్రభుత్వ భూమిగా పహాణి రికార్డుల్లో నమోదై ఉందని, 2023లో కొందరు వ్యక్తులు దేవతా విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించినప్పుడు ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారనే కారణంతో బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేసినట్లు గుర్తుచేశారు. రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలాలు ఎలా ప్రైవేటు భూములుగా మారాయనే అంశంపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఇదే సర్వే నెంబర్ 157/1లో ఇతరులకు రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రభుత్వ భూమిని కాపాడి, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి సీతక్కలకు లేఖ రాసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధులు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పేదల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొంటూ, ఈ నియోజకవర్గానికి చెందిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా ప్రభుత్వ భూముల పరిరక్షణకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రేపు నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షకు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీగణేష్, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా ప్రత్యక్షంగా హాజరై మద్దతు తెలపాలని, ప్రభుత్వ భూములను కాపాడి పేదల సంక్షేమానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు, స్థానిక వడ్డెర సంఘం నాయకులు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామంతపూర్ హోమియో వైద్య కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన సదస్సు, ప్రదర్శన





**ఉప్పల్,జూన్ 13,(ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ భారతీయ వైద్య సంపద సంస్థ (చీ××వీఎ) ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన సదస్సుమరియు ప్రదర్శన భారత ప్రభుత్వం వారి ఆయుష్ మంత్రిత్వ శాఖ లోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్తు కు చెందిన నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డిఅన్నారం. '12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని' పురస్కరించుకుని శనివారం జె.ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక యోగా అవగాహన 'కామన్ యోగా ప్రోటోకాల్' (ఞూ) ప్రదర్శన నిర్వహించారు. సంస్థ ఇన్ఛార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ మార్గదర్శకత్వంలో (చీ××వీఎ) ప్రత్యేక బృందం ఈ కళాశాలను సందర్శించింది. ఈ బృందంలో డాక్టర్ బిస్వ రంజన్ దాస్, రీసెర్చ్ ఆఫీసర్ (హోమియోపతి), డాక్టర్ అంబిలి– సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఆయుర్వేద), శ్రీనివాసరావు లైబ్రేరియన్,, డాక్టర్ సత్యవ్రత నందా రీసెర్చ్ అసిస్టెంట్ (సంస్కృతం) ఇతర సిబ్బంది ఉన్నారు. కార్యక్రమం ప్రారంభం లో డాక్టర్ బిస్వ రంజన్ దాస్ రీసెర్చ్ ఆఫీసర్ (హోమియోపతి), చీ××వీఎ సంస్థ గురించి వివరించారు.. అలాగే అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 ప్రాముఖ్యతను తెలియజేశారు. జె.ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియోపతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. లింగరాజు మాట్లాడుతూ. యోగాను ప్రోత్సహించడంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ, మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా (వీణచీ×) జజ=ూూ–చీ××వీఎ చేస్తున్న కృషిని అభినందించారు . డాక్టర్ అంబిలి (ూ=ఖీ)ఆయుర్వేద సదస్సుకు హాజరైన వారికి యోగాపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు. యోగా థెరపిస్ట్ డాక్టర్ జి . గీతా రాణి.. కళాశాల అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్లు ఆసుపత్రి సిబ్బందితో 'కామన్ యోగా ప్రోటోకాల్' (ఞూ) ఆసనాలను ప్రత్యక్షంగా చేయించారు. ఈ సందర్భంగా హాజరైన అధ్యాపకులుకు, సిబ్బందికి ఇన్స్టిట్యూట్ తరపున వాము, తమలపాకు, మాచిపత్రి, పిప్పలి, జలబ్రహ్మి, శతావరి, ఇన్సులిన్ మొదలైన ఔషధ మొక్కలను పంపిణీ చేశారు. దీనితో



పాటు, ఆయుర్వేద జీవన విధానాలైన రుతుచర్య, దినచర్య, సమతుల్య ఆహారం, ఆయుర్వేద గృహ వైద్యం, స్వస్థవృత్తం, పంచకర్మ ప్రక్రియలపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. విజయ, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ జి. సోమ్య, ప్రధాన సీనియర్ వైద్య అధికారి ఒ డాక్టర్ టి. మోహన్లాల్, సీనియర్ వైద్య అధికారి అలాగే ఇతర కళాశాల అధ్యాపకులు, ఆసుపత్రి వైద్యులు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సత్యవ్రత నందా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం



**ఉప్పల్,జూన్ 13,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో శనివారం వరంగల్ నుండి విచ్చేసిన నాట్యగురువు పరంజ్యోతి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. మూషిక వాహన, నమశివాయతేయ్ ,అలరులు కురియగా, గరుడగమనా, జయ జనార్ధన, అయిగిరినందిని, మామవతు శ్రీ సరస్వతి మొదలైన అంశాలను కళాకారులూ శ్రీనిక, సహస్ర, అభిరాం, రిత్విక, రుషిక, హంవీక చిన్మయి,అభిజ్ఞ, మయూఖ, అక్షర, శాన్వి, మనస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# తాడ్‌బండ్ ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

పోలీసుల నిఘా, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రక్రియ

వదంతులను నమ్మవద్దన్న ఆలయ ఈఓ నరేందర్



**బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి) :** తాడ్‌బండ్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం హుండీ ఆదాయాన్ని లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ శనివారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సీసీ కెమెరాలు, పోలీసుల పర్యవేక్షణలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. దేవాలయానికి విరాళాలు అందించాలనుకునే భక్తులు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించి అధికారికంగా విరాళాలు సమర్పించి రశీదులు పొందాలని సూచించారు. హుండీ ఆదాయం, విరాళాలకు సంబంధించి ఎలాంటి వదంతులను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. హిందూ దేవాలయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఈఓ నరేందర్ పిలుపునిచ్చారు. ఆలయ అభివృద్ధికి భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

---రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బండ్లగూడ జాగీర్ లో 2.43 కోట్ల నిధులతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ లో 2.43 కోట్ల నిధులతో పద్మశ్రీ హిల్స్, నర్సిరెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీ, పివిట్టి కాలనీ బి బ్లాక్ కాలనీలలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లను బలోపేతం చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఇంకా మిగిలి ఉన్న పనులను అంచలంచలుగా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, రాందాస్, పాప యాదవ్, సాగర్ గౌడ్, హరీష్ గౌడ్ స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం



**ఉప్పల్,జూన్13,(ప్రజాజ్యోతి)**
హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన చెరువు సుందరి కరణ సంబరాలు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,దశాబ్దాల సమస్య పరిష్కారం అవుతున్న సందర్భంగా నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆదివారం ఉదయం కార్యక్రమానికి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ విట్టల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ వేముల మారయ్య భూపాల్ రెడ్డి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ ఖాదర్ లడ్డు శివ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్‌లోని రామ్‌నగర్‌లో బోర్‌వెల్ మరమ్మతులు -- స్థానికులకు ఊరట



**అల్వాల్ జూన్ 13 ప్రజా జ్యోతి** అల్వాల్‌లోని రామ్‌నగర్ ప్రాంతంలో బోర్‌వెల్ పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య తలెత్తిందని స్థానికులు ఫిర్యాదు చేయగా, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి స్వయంసహాయ పద్ధతిలో బోర్‌వెల్‌ను మరమ్మతు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో స్థానిక ప్రజలకు నిరంతర నీటి సరఫరా పునరుద్ధరించబడింది. ఈ సందర్భంగా ప్రాంతాన్ని సందర్శించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నివాసితులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. తాగునీటి సమస్యతో పాటు కాలనీలోని పలు పౌర సమస్యలపై ప్రజలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్థానికుల నుంచి వచ్చిన వినతులను శ్రద్ధగా విన్న ఆమె, సంబంధిత అధికారుల దృష్టికి అన్ని సమస్యలను తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బోర్‌వెల్ మరమ్మతు పనులు తక్షణమే పూర్తి చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించినందుకు స్థానికులు శాంతి శ్రీనివాస్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె నిరంతరం కృషి చేయడం పట్ల వారు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, అరుణ్, లింగారెడ్డి, మహేందర్, జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్,గ్రామ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది.శనివారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో గట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్,గ్రామ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం తమ గ్రామంలోని అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతీ భవన నిర్మాణం,భూగర్భ మురుగు కాలువలు,గ్రామంలో సీ.సీ రోడ్లు,బిటి రోడ్లు,కల్వకుర్తికి వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణంతో పాటు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఎమ్మెల్యేతో విన్నవించుకున్నారు.ఈ విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.త్వరలోనే గట్టుఇప్పలపల్లి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు రేణు రెడ్డి,శెట్టి రాజశేఖర్,ముకురాల అశోక్ గౌడ్,కోల శ్రీను,యంగిరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గట్టుఇప్పలపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,బోయ కిషన్,ఏదుల శంకర్,సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అండర్ పాస్ వద్ద వాహనదారులకు ఇబ్బంది రాకుండా ప్రత్యేక చర్యలు

**కొత్తూరు సీఐ నరసయ్య**









**కొత్తూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** కొత్తూరు అండర్పాస్ లో వర్షానికి నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొత్తూరు సిఐ నర్సయ్య అన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. వర్షాకాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అండర్పాస్ లో నీరు నిల్వ ఉండకుండా సిబ్బందితో కలిసి శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, శాశ్వత బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో నీటి లోతు తెలవక అండర్పాస్ లో వాహనాలు నడపవద్దని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నీటితో నిండిన మార్గాలను పూర్తిగా నివారించాలని ప్రజలకు సీఐ నర్సయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యశిల్లారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదే

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి**
**పి ఎమ్మార్పీఎస్ ఇటుక గోపి**




**బోయిన్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూములను పరిరక్షించి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని సామాజిక కార్యకర్త పి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఇటుక గోపి అన్నారు. ఈ నియోజకవర్గానికి చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమణల నుంచి రక్షించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నట్లు తెలిపారు.ప్రజల అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు వాటిని సామాజిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తని, వాటి సంరక్షణకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. రేపు జరగబోయే రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారని కోరారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో మొగిలిశెట్టి పెద్దయ్య వృద్ధాప్యంలో బాధపడుతూ శనివారం పరమపదించారు.ఈ విషయం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ తనయుడు వానరాశి వెంకటేష్ లు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం వారికి తక్షణసాయంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ రూ.3వేల రూపాయలు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ రూ.3వేల రూపాయలతో పాటు వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ తనయుడు వెంకటేష్ 50 కేజీల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి రెహామన్,వార్డు సభ్యులు ఎండి సుభాన్,పెంటయ్య గౌడ్,కరోబర్ రవి,నరసింహ తదితరులు ఉన్నారు.

# కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో గంగాధర్ బర్త్‌డే సెలబ్రేషన్స్



**అల్వాల్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రక్షణ సేన (౧=ా) సీనియర్ నాయకులు వరికుప్పల గంగాధర్ జన్మదిన వేడుకలు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సాదరంగా జరిగింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత గంగాధర్‌కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగాధర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, గంగాధర్ పార్టీ బలోపేతానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రజా సమస్యలపై ఆయన నిరంతరం పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీనచారి, రూప్ సింగ్,వీరన్న, ఇస్మాయిల్, డేవిడ్,శ్రీకాంత్ గౌడ్,సాయి నేత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేక్‌షోర్ మాల్ సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం... పలువురికి గాయాలు

**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లేక్‌షోర్ మాల్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. ఫిర్యాదుదారుడు చిట్టిగోని శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం, తాను తన కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి తుంగభద్ర ప్రాంతంలోని దేవాలయ దర్శనం ముగించుకొని తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా సుమారు 3.00 గంటల సమయంలో కూకట్‌పల్లి లేక్‌షోర్ మాల్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఞా 13 ఞాఖీ 1122 నంబరు గల పోలో కారులో ప్రయాణిస్తుండగా, ఞా 28 ఞ్ 3222 నంబరు గల కారు డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ వచ్చి వారి వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ఉన్న కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సనత్‌నగర్‌లోని రెనోవా నీళిమ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మొహమ్మద్ అబ్దుల్ సామి (22)గా గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తలకొండపల్లి ఉప సర్పంచ్ ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక







**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీలకు గల ఉప సర్పంచ్‌లు శనివారం రాష్ట్ర ఉప సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో తలకొండపల్లి మండల ఉప సర్పంచ్‌ల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా పెద్దూర్ తండా ఉప సర్పంచ్ మూడవత్ భాస్కర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉప సర్పంచుల మండల ఉపాధ్యక్షుడిగా రాంపూర్ గ్రామానికి చెందిన సప్పిడి ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా వెల్జాల్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,సంయుక్త కార్యదర్శిగా చుక్కాపూర్ గ్రామానికి చెందిన లావణ్య శ్రీనివాస్లను, కోశాధికారిగా గోపి నాయక్‌ను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా మాదాయపల్లి గ్రామానికి చెందిన చిల్కం ఆంజనేయులు,గట్టుఇప్పలపల్లి అనితవిజయ్,గౌరిపల్లి బండారి రమేష్లను ఎంపిక చేశారు.ఈ కమిటీ యొక్క ఏర్పాటు రాష్ట్ర ఉప సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీని మండలంలోని 32 గ్రామాల ఉప సర్పంచ్‌లలో ముగ్గురు ఉప సర్పంచులు గైరాజరైనట్లు మిగతా ఉప సర్పంచ్లల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం నూతన ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులతో సహా కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని ఉప సర్పంచ్ ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మూడవ్ భాస్కర్ నాయక్,ఉపాధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు మాట్లాడుతూ...ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.గ్రామాభివృద్ధి,స్థానిక సంస్థల బలోపేతం కోసం పనిచేస్తామని తెలిపారు.తమ ఎన్నికలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు రవీందర్ రెడ్డి,నూకం కోటేశ్వర్,మద్రి రాముడు,నర్సింహా,తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డి,ఇంద్రకాంతి శ్రీశైలం,రాజు,రామావత్ నర్సింహా,రాత్లావత్ కిషన్,నూనె రాఘవేందర్, చందు,గుమ్మడి రాజు,రాఘవేందర్,జర్పుల రవి,ఇంద్రకాంటి లక్ష్మి,వెంకటేష్,డెరంగుల అనిత,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**. పొదుపు సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ**
**. కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**





**బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు పరిధిలో మహిళా సాధికారతకు విశేష ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లి పెద్దతోకట్ట కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను జంపన ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, బంగారు సదానంద్, మారుతి గౌడ్, మీట్టు, వరప్రసాద్, మహిళా సంఘాల ప్రతినిధులు వసంత, సరిత తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్సకు రూ.1 లక్ష ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**. పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యత : ఎమ్మెల్యే శ్రీగణేష్**



బోయిన్ పల్లి, జూన్ 13.(ప్రజా జ్యోతి) : నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.శనివారం తన నివాస కార్యాలయంలో బోయిన్‌పల్లి చిన్నతోకట్ట ప్రాంతానికి చెందిన శరత్‌కు వైద్య చికిత్స నిమిత్తం రూ.1 లక్ష విలువైన ఎల్‌ఓసీ ను అందజేశారు.శరత్ చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వం నుంచి ఈ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదవాడి వైద్యానికి డబ్బు అడ్డంకి కాకూడదని, ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే సహకారంతో చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు



**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ.25 లక్షలు రూపాయల పనులను శంకుస్థాపన చేసి సర్పంచ్ మెరిగే భారతమ్మ,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతిప్రదీప్ రెడ్డిలు ప్రారంభించడం జరిగింది.చౌదర్ పల్లి గ్రామంలో రూ.25 లక్షల రూపాయలతో కొనసాగుతున్న అండర్ డ్రైనేజ్ పనులు దుడ్డు జంగయ్య ఇంటి నుంచి బోదాసు జంగయ్య ఇంటి వరకు,అలాగే తడిసిన సంజీవరెడ్డి ఇంటి నుంచి బోదాసు జంగయ్య ఇంటితో పాటు కిక్కిరి యాదమ్మ ఇంటి నుంచి బోదాసు జంగయ్య ఇంటి వరకు అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభం చేసి కొనసాగుతున్న పనులను శనివారం సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డిలు పరిశీలించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కోసం రూ.25 లక్షల రూపాయలు మంజూరు చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## బాకారంలో విద్యుత్ సంక్షోభం

రెండు రోజులుగా చీకట్లో గ్రామ ప్రజలు

ప్రజల సమస్యలకు స్పందించని అధికారులు.. ఫోన్ చేసినా పట్టించుకోని ఏఈ ఆము నాయక్

అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ బాకారం 1వ వార్డు సభ్యుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి



**మొయినాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలం పరిధిలోని బాకారం గ్రామంలో గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో కరెంట్ లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తాగునీటి సరఫరా స్తంభించడంతో పాటు గృహ అవసరాలు, వ్యవసాయ పనులు, చిన్న వ్యాపారాల నిర్వహణ కూడా ప్రభావితమవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ల విద్యుత్ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బాకారం 1వ వార్డు సభ్యుడు కొంతం నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సమస్యపై మొయినాబాద్ విద్యుత్ శాఖ ఏఈ ఆము నాయక్‌కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదని ఆరోపించారు. అదేవిధంగా బాకారం పరిధిలో విధులు నిర్వహిస్తున్న లైన్‌మ్యాన్ మనోహర్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా అనేకసార్లు ఫోన్ చేసినప్పటికీ ఫోన్ ఎత్తకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని ఆయన మండిపడ్డారు. గ్రామంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో విద్యార్థులు చదువుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు తెలిపారు. వెంటనే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం

. చికోటీ గార్డెన్ వద్ద పరిస్థితులపై సీపీ సుమతి, కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష



**బోయిన్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిని అంచనా వేసేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్‌తో కలిసి బేగంపేట చికోటీ గార్డెన్ ప్రాంతాన్ని శనివారం సందర్శించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో నీటి నిల్వలు, ట్రాఫిక్ అంతరాయాలు, సహాయక చర్యల పురోగతిని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ట్రాఫిక్ సజావుగా సాగేలా తీసుకుంటున్న చర్యలను అధికారులు దగ్గరుండి సమీక్షించారు.ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పోలీసు అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరంలో ఉన్న పౌరులకు తక్షణ సహాయం అందించడంతో పాటు పౌర, విపత్తు నిర్వహణ సంస్థలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించారు.అదేవిధంగా, పోలీసులకు సహకరించేందుకు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆమె కోరారు.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం




**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో దాదాపు 7సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఇటీవల బదిలీపై కేశంపేట్ మండల పరిధిలోని చెవులపల్లి గ్రామానికి విధి నిర్వహణలో భాగంగా బధిలి కావడం జరిగింది.చుక్కాపూర్ గ్రామంలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి గ్రామ ప్రజల మరియు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందిన చంద్రశేఖర్ నేడు చుక్కాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు స్థానిక సర్పంచ్ మాకం వీరేశలింగం మరియు మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ,మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య గార్ల సమక్షంలో చంద్రశేఖర్ ను శుక్రవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి తలకొండపల్లి మండల ఎంపీఓ మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చుక్కాపూర్ గ్రామ వార్డు సభ్యులు మరియు అర్ సి కన్వెన్షన్ ప్రోపరేటర్ కాలూరి రామచంద్రయ్య,,ఉపాధ్యాయులు శ్రీరాములు,దిశా రిపోర్టర్ చంద్రకుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## 12 ఏళ్ల మోదీ పాలన చారిత్రాత్మకం

-బీజేపీ అధికార ప్రతినిధి డా.ప్రభా గౌడ్




**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని గత 12 ఏళ్ల పాలన దేశ చరిత్రలో సంస్కరణలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కొత్త దిశను చూపిందని బీజేపీ అధికార ప్రతినిధి డా.ప్రభా గౌడ్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మోదీ పాలనలో భారత్ అంతర్జాతీయ వేదికలపై గౌరవప్రదమైన స్థానం సంపాదించిందని అన్నారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. జన్‌ధన్ ఖాతాలు, జల్ జీవన్ మిషన్, పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది మందికి ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. తీన్ తలాక్ రద్దు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ చట్ట సంస్కరణలు వంటి కీలక నిర్ణయాలను మోదీ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. కోవిడ్ సమయంలో 'వ్యాక్సిన్ మైత్రి' ద్వారా 100కుపైగా దేశాలకు వ్యాక్సిన్లు పంపిణీ చేసి భారత్ ప్రపంచానికి ఆపద్బాంధవుడిగా నిలిచిందని అన్నారు. గత 12 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరిక రేఖకు ఎగువకు చేరారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వీరేందర్ యాదవ్, కార్యక్రమ సమన్వయకర్త నరసింహ పాల్గొన్నారు.

## లుఫ్తాన్సా విమానానికి బాంబు బెదిరింపు మెయిల్


జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ నుండి శంషాబాద్ వస్తుండగా ఘటన

అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ అధికారులు




**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు కాల్ రావడంతో కలకలం తీవ్ర రేపింది. జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ నుండి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ అనే విమానానికి గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ పంపారు. విమానంలో మానవరహిత బాంబు ఉందని.. అది ఏ క్షణం అయినా ల్యాండ్ అయ్యేలోపు పేలిపోతుందంటూ మెయిల్లో పేర్కొన్నారు. దీంతో ఎయిర్పోర్ట్,ఎయిర్‌లైన్స్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు.శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ అవ్వగానే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎయిర్పోర్ట్ పోలీసులు. అయితే శంషాబాద్ ఎయిర్ పోర్ట్కు బాంబు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అనేకసార్లు ఎయిర్ పోర్ట్కు బెదిరింపు మెయిల్స్, కాల్స్ వచ్చాయి. ఇలాంటి బెదిరింపు కాల్స్ లో చాలా వరకు ఆకతాయిలు పంపినవే ఉన్నాయి.

## 'నేచర్స్ లెగసీ' ఫోటోగ్రఫీ ప్రదర్శన ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రముఖ వన్యప్రాణి ఛాయాచిత్రకారుడు హైమాకర్ వల్లూరి రూపొందించిన 'నేచర్స్ లెగసీ' వన్యప్రాణి, ప్రకృతి ఛాయాచిత్రాల ప్రదర్శనను హైదరాబాద్ లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్ఎండీఏ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్-ఇండియా ట్రస్టీ, హైదరాబాద్ కార్యాలయ ఛైర్మన్ అనిల్ కుమార్ వి.ఈపూర్, భారత ప్రభుత్వ మాజీ శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి డా.శ్రీవారి చంద్రశేఖర్, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అనూప్ సింగ్ ఐఎఫ్ఎస్ పాల్గొన్నారు. జూన్ 14 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో హైమాకర్ వల్లూరి రెండు దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా చిత్రీకరించిన అరుదైన వన్యప్రాణులు, ప్రకృతి దృశ్యాల ఛాయాచిత్రాలు ప్రదర్శిస్తున్నారు. ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రదర్శన దోహదపడుతుందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. హైమాకర్ వల్లూరి మాట్లాడుతూ, ప్రకృతి వైవిధ్యం, అందం, పరిరక్షణ అవసరాన్ని ప్రజలకు చేరవేయడమే 'నేచర్స్ లెగసీ' లక్ష్యమని తెలిపారు. తెలంగాణ జీవ వైవిధ్యంపై ప్రత్యేక ఫోటో ఆల్బమ్ రూపొందించాలని జయేష్ రంజన్ సూచించారు.

## సీఎం సహాయ నిధితో పేదలకు ఎంతో మేలు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** సీఎం సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.హైదరాబాదులోని తన నివాసంలో తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గొరిగే వెంకటయ్యకు మంజూరైన రూ.75వేల సీఎం సహాయనిధి చెక్కును శనివారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం సహాయనిది ఊరట కలిగిస్తుందన్నారు.సీఎం సహా నిధి పేదలకు వరం లాంటిదని,పేద ప్రజలందరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,గట్టుఇప్పలపల్లి వార్డు సభ్యులు రేణు రెడ్డి,నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మన బడిలో మన జ్ఞాపకాలు సమస్త పూర్వ విద్యార్థుల సందడి

**50 బ్యాచ్‌ల అపూర్వ సమ్మేళనం**

**షాబాద్, జూన్ 13 మేజర్ న్యూస్ (ప్రజాజ్యోతి )** షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (పెద్ద స్కూల్) చరిత్రలో నిలిచిపోయే విధంగా శనివారం నిర్వహించిన మన బడిలో మన జ్ఞాపకాలు -- సమస్త పూర్వ విద్యార్థుల సందడి కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. 1975-76 తొలి పదో తరగతి బ్యాచ్ నుంచి నేటి వరకు చదివిన 50 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు పొందారు. పాఠశాల రోజులలో చేసిన చిలిపి చేష్టలు, స్నేహబంధాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ అపూర్వ సమ్మేళనాన్ని 1992-93 బ్యాచ్‌కు చెందిన కొండ విజయ్‌కుమార్, ప్రవీణ్, మల్లికార్జున్ తదితర మిత్రులు నెల రోజులపాటు ప్రత్యేకంగా కృషి చేసి విజయవంతం చేశారు. రాష్ట్ర, దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులకు సమాచారం చేరవేసి కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టారు. ఉదయం ప్రారంభమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అనుభవాలు, ఉపన్యాసాలు, ఉపాధ్యాయుల సందేశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. షాబాద్ మండలములో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలనీ దీనికోసం ప్రతి ఒక్కరు మన బాధ్యతగా చర్య తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. మధ్య మధ్యలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు అందరినీ అలరించగా, విజేతలకు వెంటనే జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. మూడు వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు, అతిథులు తరలివచ్చుడంతో పాఠశాల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. వాహనాల పార్కింగ్‌కు స్థలం లేక కిలోమీటరు దూరం వరకు వాహనాలు నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంత భారీ సంఖ్యలో పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరడాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాకీ చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా హాకీ చైర్మన్ రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీమ్ భరత్, ఎంఈఓ లక్ష్మణ్, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు,







ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అరుదైన ఈ సమ్మేళనం షాబాద్ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోనుంది. అరుదైన ఈ సమ్మేళనం షాబాద్ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయింది. అర్ధ శతాబ్ద కాలానికి చెందిన 50 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ మహాసమ్మేళనం స్నేహబంధాలు, గురు-శిష్య అనుబంధాలు, పాఠశాల జ్ఞాపకాలను మరోసారి సజీవం చేసింది. వేలాది మంది పూర్వ విద్యార్థుల హాజరుతో షాబాద్ మండల కేంద్రం జనసంద్రంగా మారగా, ఈ కార్యక్రమం పాఠశాల చరిత్రలోనే కాకుండా షాబాద్ చరిత్రలోనూ ఒక అపూర్వమైన, చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయింది.

## ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా

# 100 అడుగుల రహదారి విస్తరణ

ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం..

నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు

ఉషముల్లపూడి కమాన్--గాజులరామారం మార్గంలో పనుల వేగం పెంచాలని అధికారులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆదేశం



**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉషముల్లపూడి కమాన్--గాజులరామారం ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వయా ఎల్లమ్మబండ మార్గంలో చేపట్టిన 100 అడుగుల రహదారి విస్తరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, వివిధ శాఖల అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఉషముల్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు ఎల్లమ్మబండ మార్గంలో ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 100 అడుగుల రహదారి విస్తరణ పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో తానే స్వయంగా అధికారులతో కలిసి ఉషముల్లపూడి కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర నిర్వహించి, రహదారి విస్తరణకు ఉన్న అడ్డంకులను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం పనులకు ఆటంకంగా ఉన్న సమస్యలను దశలవారీగా తొలగిస్తూ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**అడ్డంకుల తొలగింపు -- యుద్ధప్రాతిపదికన పనులు**

రహదారి మధ్యలో ఉన్న భారీ బండరాళ్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల స్థానభ్రంశం, చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని గాంధీ తెలిపారు. రహదారి విస్తరణ సమయంలో దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్‌ను వెంటనే పునరుద్ధరించే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ లేదు**

రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీ పడకూడదని పీఏసీ చైర్మన్ స్పష్టం చేశారు. ప్రజల డబ్బుతో చేపడుతున్న అభివృద్ధి పనులు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రహదారి డివైడర్ల మధ్య సుందరీకరణ పనులు చేపట్టి, రహదారిని ఆధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను వేగంగా తరలించి పనులకు ఆటంకాలు తొలగించాలని చెప్పారు.

**సమయం -- ఇంధనం ఆదా**

100 అడుగుల విస్తృత రహదారి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రజల సమయం, ఇంధనం కూడా ఆదా అవుతుందని గాంధీ పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన రవాణా వ్యవస్థ అందించడమే లక్ష్యమని చెప్పారు. "ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన కోసం శాయశక్తులా కృషి చేస్తాను. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు.

**శేరిలింగంపల్లి అభివృద్ధే లక్ష్యం**

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనలో తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానని ఆరెకపూడి గాంధీ పునరుద్ఘాటించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**ఉషముల్లపూడి కమాన్--గాజులరామారం మార్గంలో 100 అడుగుల రహదారి విస్తరణ**

ఎల్లమ్మబండలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యం, విద్యుత్ స్తంభాల స్థానభ్రంశం, బండరాళ్ల తొలగింపు వేగవంతం చేయాలని అన్నారు. దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్ పునరుద్ధరణ నాణ్యతలో రాజీ లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు సమయం, ఇంధనం ఆదా చేసే ఆధునిక రహదారి నిర్మాణం చేపట్టాలని, శేరిలింగంపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు.

## ప్రధానమంత్రి మోదీ ని ఆశీర్వదించు తల్లీ

- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి):** ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ కి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని దేశ వ్యాప్తంగా బిజెపి నేతల ప్రత్యేక పూజలు గురువారం సాయంత్రం సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ అర్చకులు ప్రధాని మోదీ దీర్ఘాయుష్యు ప్రసాదించాలని మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మల్క కొమరయ్య భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మరికొన్నేళ్లపాటు ప్రధానిగా సేవలు అందించేలా ఆశీర్వదించాలని మొక్కులు ప్రజా సేవే పరమావధిగా సత్ సంకల్పంతో ముందుకు వెళ్తూ ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం భారతదేశానికి స్ఫూర్తిదాయక ఎమ్మెల్సీ కొమరయ్య.ఆ మహాంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రధాని మోదీగారిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సాయంత్రం సికింద్రాబాద్ లోని మహాంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేశారు. ప్రధాని మోదీ కి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, మరికొన్నేళ్లపాటు ఈ దేశానికి సేవ చేసేలా ఆశీర్వదించాలని మొక్కుకున్నారు.ఈసందర్భంగా ఆలయ మల్క కొమరయ్యకు ఆలయ మర్యాదల ప్రకారం సాదరస్వాగతం పలికి ప్రత్యేక దర్శన, పూజల ఏర్పాటు చేశారు.మహాంకాళి అమ్మవారికి మోదీ పేరుతో అర్చనలు, అభిషేకాలు చేసి, ఎమ్మెల్సీ కి అమ్మవారికి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు.

## చిల్కూర్‌లో ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ

గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

30 రోజుల ఉచిత శిక్షణతో పాటు హాస్టల్, భోజన సౌకర్యం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళల నుంచి దరఖాస్తుల ఆహ్వానం



**మొయినాబాద్ :జూన్ 13( ప్రజా జ్యోతి)** భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్‌బీఐ ఆర్‌సెటీ), చిల్కూర్‌లో గ్రామీణ మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ అందించనున్నట్లు సంస్థ సంచాలకులు మొహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం జూన్ 17, 2026 నుంచి ప్రారంభం కానుండగా, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
శిక్షణ కాలవ్యవధి 30 రోజులు కాగా, అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించబడుతుంది. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫాం మరియు టూల్ కిట్లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి రంగంలో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందినవారై ఉండాలి. వయస్సు 18 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. ఆసక్తి గల మహిళలు జూన్ 12 నుంచి సంస్థ కార్యాలయంలో లేదా ఫోన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు కోసం ఎస్ఎస్‌సీ మెమో, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుంది. మరిన్ని వివరాల కోసం 8500165190, 9550606019 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. చిల్కూర్‌లోని ఎస్‌బీఐ ఆర్‌సెటీ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. నిరుద్యోగ మహిళలకు ఈ సమాచారం చేరేలా వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయాలని నిర్వాహకులు కోరారు.

# వి.ఎస్. వర్మ జ్ఞాపకార్థం క్షత్రియ క్రీడోత్సవాలు ప్రారంభం





యువత క్రీడల్లో రాణించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో క్షత్రియ క్రీడోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి.వి.ఎస్. వర్మ జ్ఞాపకార్థ వాలీబాల్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లు ఘనంగా ప్రారంభమయ్యాయి. కెపిహెచ్‌బి కాలనీలోని అల్లూరి సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు క్షత్రియ క్రీడోత్సవం కమిటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు, యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలకే పరిమితమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయాన్ని పిల్లల అభిరుచికి అనుగుణంగా ఏదైనా క్రీడలో పాల్గొనేలా చూడాలని కోరారు. దీంతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరగడంతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం కూడా మెరుగుపడుతుందని వివరించారు. అంతేకాకుండా వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో ఏదో ఒక రకమైన వ్యాయామం లేదా క్రీడను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. సమాజంలో ఆరోగ్యవంతమైన తరం ఎదగాలంటే క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే క్రీడాకారులతో కలిసి ముచ్చటించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడా మైదానంలో ఆటలను ప్రారంభించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శ్యామల రాజు, మైనర్ రాజు, డి.ఎస్. రాజు, భీమరాజు వెంకటేశ్వరరాజు, ఎస్.ఆర్. స్పోర్ట్స్ సభ్యులు, క్షత్రియ యువజన సమాఖ్య ప్రతినిధులు, క్రీడాకారులు, యువత, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడల ద్వారా యువతను ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లు కూకట్‌పల్లి ప్రాంతంలో క్రీడా వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.
??

## వర్షాకాలంలో జాగ్రత్తలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ

కొత్తూరు చౌరస్తాలో పలు వాహనదారులకు సూచనలు చేసిన డిసిపి



**కొత్తూర్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** వర్షాకాలంలో వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ సూచించారు. శనివారం కొత్తూరు మున్సిపాలిటీలో పెంజర్ల చౌరస్తాలో ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ,ట్రాఫిక్ సిఐ శంకరయ్య తో కలిసి పలు వాహనదారులకు వర్షాకాలంలో జరిగే ప్రమాదాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ..వర్షం పడుతున్నపుడు వాహనాలను నెమ్మదిగా నడపాలని అన్నారు. సాధారణం కంటే మరింత నెమ్మదిగా వాహనాలు నడపటం చాలా ముఖ్యం అని చెప్పారు.ఓ వైపు వాహనాన్ని నడుపుతూనే.. మరో వైపు రోడ్డుపై ఉన్న నీటిని కూడా ఓ కంట గమనిస్తూ ఉండాలని డిసిపి శివం ఉపాధ్యాయ సూచించారు.రోడ్డు కనిపిస్తున్నట్లు ఉన్న వైపు మాత్రమే వాహనాన్ని నడపాలని అన్నారు.అత్యవసర సమయంలో డయల్ 112 కి కాల్ చేసేలా మీ మొబైల్ /మీ వాహనంలో వీలైతే స్పీడ్ డయల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



**రంగారెడ్డి జూన్13 (ప్రజాజ్యోతి)** చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండటంపై ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏం.ఏం.సి.ప్రాజెక్ట్ ఈ.ఈ. రోహిణితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే, దాదాపు రెండున్నర నెలల క్రితం ప్రారంభమైన రోడ్డు మరమ్మత్తు పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు ఆలస్యం కావడం వల్ల హయత్‌నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. యూ-టర్న్ కోసం ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ప్రయాణ సమయం పెరగడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు రేయింబవళ్లు పనిచేసి చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ వర్క్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో సొసైటీ నిర్వాహకుల భారీ కుంభకోణం.

రైతుల సంతకాలను ఫోర్జరీ చేస్తూ బిల్లులు దండుకుంటున్న అక్రమార్కులు

జగన్ గూడ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బయటపడిన బాగోతం



**శామీర్ పేట్, జూన్ 13,(ప్రజాజ్యోతి)** అన్నదాతల కష్టాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సొసైటీ నిర్వాహకులు వారిని నిలువునా ముంచేస్తున్నారు.

సొసైటీ నిర్వాహకులు అక్రమ మార్గాలతో రైతులను అప్పుల ఊబిలోకి నెడుతున్నారు.పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే దాన్యం బ్యాగుల్లో భారీగా కోతలు విధిస్తు నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్న బాగోతాన్నీ రైతులు శనివారం బట్టబయలు చేశారు. మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు దాన్యాన్ని విక్రయించారు. రైతులు తూకం వేసిన దాన్యం బస్తాల రశీదు ఒకలాగ ఉంటే ట్రక్ షీట్ లో మరో విదంగా నమోదు చేస్తు రైతుల పొట్టకొడుతున్నారు. ఇటీవల జగ్గంగూడలో ఓ లారీని దాన్యం బస్తాలతో లోడ్ చేయగా సుమారు 810 బ్యాగులు మిల్లర్లకు తరలించారు. మిల్లర్ల వద్ద తూకం వేసి ఓ లారీ లోడ్ లో సుమారు 33 బ్యాగులు కోత విధిస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేతివాటం ప్రదర్శించి 63 బ్యాగులు కోత విధించినట్లు లెక్కల్లో చూపడంతో కేంద్రం నిర్వాహకుల బాగోతం వెలుగులోకి వచ్చింది. రైతుల సంతకాలను ఫోర్జరీ చేస్తు ఇష్టానుసారంగా బిల్లులు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. అలియాబాద్ దాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ విజయ్ ఆదేశాలతో చేసున్నట్లు జగ్గంగూడ దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు రాము తెలిపాడు. ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటు దీంట్లో అధికారుల చేతివాటం కూడా ఉండొచ్చని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యం విక్రయించాలని జిల్లా ఉన్నతా ధికారులు చెబుతున్నప్పటికి రైతులకు జరుగుతున్న అన్యాయంపై అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన దాన్యం మిల్లర్లకు చేరే సరికి తూకంలో భారీగా తేడాలు వస్తున్నాయని దీంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు వాపోతున్నారు.

రైతుల సంతకాలను ఫోర్జర్ చేసి రసీదుల పై సంతకాలు చేస్తూ ఓటీపీలు తెప్పించుకుని రైతుల ఖాతాల్లో వారికి రావాల్సిన సరైన డబ్బులను వేయడం లేదని రైతులు ఆరోపించారు.ఇప్పటికైన జగ్గంగూడ కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న భారీ కుంభకోణాన్ని ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు విష్ణువర్ధన్ రెడ్డి, వీరేశం, ప్రహ్లాద్, సత్తయ్య, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో భారీ ఫార్మా మోసం బట్టబయలు

**70.56 లక్షల విలువైన స్టాక్ స్వాధీనం.. నిందితులపై కేసు నమోదు**



**అల్వాల్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** అల్వాల్ ప్రాంతంలో భారీ ఫార్మా మోసాన్ని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు బట్టబయలు చేశారు. ఓల్డ్ అల్వాల్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న డీకే ఫార్మాస్యూటికల్స్ సంస్థపై నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఔషధాల తయారీలో వినియోగించే ఫార్మా ఎక్సిపియెంట్స్‌పై నకిలీ లేబుళ్లు అతికించి విక్రయిస్తున్న అక్రమ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారుల దాడుల్లో వివిధ రకాల ఫార్మా ముడి పదార్థాలపై తప్పుడు సమాచారం కలిగిన లేబుళ్లు అతికించి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో సంస్థలో నిల్వ ఉంచిన రూ.70.56 లక్షల విలువైన స్టాక్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్--1940 నిబంధనల మేరకు కేసు నమోదు చేసినట్లు డీసీఏ అధికారులు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులు, పత్రాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఔషధ రంగంలో ఎలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేసిన అధికారులు, దర్యాప్తు పూర్తైన అనంతరం బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే నకిలీ లేబుళ్లు, నాణ్యత లేని ఔషధ ముడి పదార్థాల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# భారత్ బైబిల్ కాలేజ్‌పై అర్ధరాత్రి అక్రమ చొరబాటు దారుల ప్రయత్నం

మేడ్చల్ పోలీసుల దౌర్జన్యం.. నిందితుడికి ఖాకీల అండ?

బీబీసీ ఆస్తుల కబ్జాకు మాజీ సభ్యుడి కుట్ర.. ఎమ్మెల్యేల అండదండలు!

56 ఏళ్ల చరిత్ర గల విద్యాసంస్థపై రాజకీయ వేధింపులు.. సీఎంను కలవనున్న బోర్డు సభ్యులు.

మేడ్చల్ పోలీసుల తీరుపై భారత్ బైబిల్ కాలేజ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం





**మేడ్చల్, జూన్ 13 (ప్రజాజ్యోతి):** మేడ్చల్‌లోని ప్రముఖ విద్యాసంస్థ 'భారత్ బైబిల్ కాలేజ్' క్యాంపస్‌లోకి నిన్న అర్ధరాత్రి జరిగిన అక్రమ చొరబాటు తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సంస్థ నుండి గతంలోనే తొలగించబడిన మాజీ సభ్యుడు జోబి ఎల్. రెడ్డి (జాబ్ ఎల్. రెడ్డి) కాలేజీ ఆస్తులను అక్రమంగా ఆక్రమించుకుని, విక్రయించాలనే దురుద్దేశంతో ఈ దౌర్జన్యానికి ఒడిగట్టాడని కాలేజీ బోర్డు సభ్యులు, యాజమాన్యం తీవ్రంగా ఆరోపించారు. ఈ అక్రమ చొరబాటుకు మేడ్చల్ పోలీసులు పూర్తిస్థాయిలో సహకరించడంపై యాజమాన్యం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నామని ప్రస్తుత బోర్డు సభ్యులు శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ?బీబీసీ బోర్డు సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి జోబి ఎల్. రెడ్డి కాలేజీ క్యాంపస్‌లోకి చొరబడటానికి ప్రయత్నించగా, అక్కడి సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. అయితే, మేడ్చల్ సబ్-ఇన్‌స్పెక్టర్ సురేష్ స్వయంగా రంగంలోకి దిగి, నిందితుడికి అండగా నిలిచారని బోర్డు సభ్యులు ఆరోపించారు. క్యాంపస్ గేట్లు తెరవకపోతే సిబ్బందిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామని ఎస్ఐ బెదిరిన్చినట్లు బోర్డు సభ్యులు చెప్పారు.ల గతంలోనే జోబి ఎల్. రెడ్డిపై మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ, చీటింగ్ కేసులకు సంబంధించి రెండు తీవ్రమైన క్రిమినల్ కేసులు (ఎఫ్ఐఆర్ నం: 701/2025, ఎఫ్ఐఆర్ నం: 1090/2025) నమోదయ్యాయి. దర్యాప్తులో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేయాల్సింది పోయి, సివిల్ వివాదంలో పోలీసులు అతనికి కొమ్ముకాయడం వెనుక అంతర్యమేమిటి?" అని కాలేజీ యాజమాన్యం ప్రశ్నించింది. ఈ భూఆక్రమణ ప్రయత్నం వెనుక కొంతమంది స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల హస్తం ఉందని యాజమాన్యం బహిరంగంగా ఆరోపించింది. రాజకీయ నాయకులు తమ అధికారాన్ని ఉపయోగించి పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని, అందులో భాగంగానే కాలేజీలో పనిచేస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ?గడిచిన 56 సంవత్సరాలుగా 3,670 మందికి పైగా ఉన్నత విద్యను అందించిన ఘన చరిత్ర భారత్ బైబిల్ కాలేజీకి ఉందని, అలాగే పేద పిల్లల కోసం నాజారెన్ గ్రామర్ స్కూల్‌ను కూడా నడుపుతున్నామని.. ఇలాంటి పవిత్రమైన విద్యా, ఆధ్యాత్మిక సంస్థలను అక్రమార్కుల నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు. ఈ రాజకీయ వేధింపులు పోలీసుల అక్రమ ప్రవర్తనపై తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రిని కలిసి త్వరలోనే అధికారికంగా వినతిపత్రం సమర్పించనున్నట్లు బీబీసీ బోర్డు ప్రతినిధులు వెల్లడించారు. అంతేకాకుండా, హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో త్వరలోనే భారీ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, నిందితుడితో చేతులు కలిపిన రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, పోలీసు అధికారుల పేర్లను ఆధారాలతో సహా బహిరంగపరుస్తామని హెచ్చరించారు. అమాయక సిబ్బందిని భయాందోళనలకు గురిచేస్తున్న అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**సిఐ సత్యనారాయణ వివరణ**

ఇదే విషయమై "ప్రజాజ్యోతి" మేడ్చల్ ప్రతినిధి సిఐ సత్యనారాయణను ఫోన్ కాల్ ద్వారా వివరణ కోరగా.. సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ.. గత బోర్డు సభ్యుడు జాబ్ ఎల్ రెడ్డిపై ఫోర్జరీ కేసు ఉందని, ప్రస్తుతం మేమే బోర్డు సభ్యులం అని చెబుతున్న వారిపై కూడా ట్రేస్పాస్ కేసులు ఉన్నాయని, రెండు వర్గాలపై నమోదైన కేసులు దర్యాప్తులో ఉన్నాయని అన్నారు. బిబిసి కళాశాల వద్దకు శుక్రవారం రాత్రి సమయంలో 100 డైల్ ద్వారా గొడవ జరుగుతుందని సమాచారం రావడంతోనే లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తవద్దని పోలీసు సిబ్బంది అక్కడికి వెళ్లినట్లు సిఐ సత్యనారాయణ వివరణ ఇచ్చారు..

# అట్టహాసంగా ప్రారంభమైన టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో



**బంజారాహిల్స్,జూన్13(ప్రజాజ్యోతి) :** టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో 6వ ఎడిషన్‌ను టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ ఇంటర్నెట్ లిమిటెడ్‌కు చెందిన ఆప్టిమల్ మీడియా సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో 6వ ఎడిషన్' ఘనంగా ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 13, 14 తేదీల్లో హాల్ నెం.3లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈ ఎక్స్‌పో కొనసాగనుందని, గృహ కొనుగోలుదారులకు ఉచిత ప్రవేశం కల్పించారని తెలిపారు. "సహీ టైమ్, సహీ ఘర్ ఔర్ సహీ ఫ్యూచర్" అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో 30కి పైగా ప్రముఖ నిర్మాణ సంస్థలు తమ 100కుపైగా ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్నాయి. ఇల్లు కొనుగోలు చేయాలనుకునే వారికి ఒకే వేదికపై విభిన్న ఎంపికలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవలి కాలంలో మెట్రో రైలు విస్తరణ, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల కారణంగా నగర మౌలిక సదుపాయాలు మరింత బలోపేతమయ్యాయని, దీంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో గృహాలపై డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఆయన తెలిపారు. అలాగే నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్, జాతీయ రహదారుల విస్తరణ వంటి కీలక ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో రహదారి అనుసంధానం మరింత మెరుగుపడిందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా నిలుస్తోందని వివరించారు.


# వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మాన్సూన్ సన్నద్ధతపై సమీక్ష

-- క్షేత్రస్థాయిలో అప్రమత్తమైన బృందాలు

**శేరిలింగంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** వాతావరణ శాఖ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో, మాన్సూన్ సన్నద్ధత చర్యల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,సి.వి. ఆనంద్, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డా. ఎం. రమేష్, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లతో కలిసి మల్కం చెరువు పరిసర ప్రాంతాల్లోని నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో చేపట్టిన ముందస్తు చర్యలు,వర్షపు నీటి పారుదల వ్యవస్థలు,అత్యవసర స్పందన ఏర్పాట్లు,వివిధ శాఖల సమన్వయ చర్యలను పరిశీలించారు.భారీ వర్షాలు కురిసిన సందర్భంలో నీటి ప్రవాహం సజావుగా కొనసాగేందుకు,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ తనిఖీలలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్,ఇంజినీరింగ్ విభాగం, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు,అర్బన్ బయోడైవర్సిటీ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.సున్నిత ప్రాంతాల్లో చేపట్టిన నివారణ చర్యల పురోగతిని పరిశీలించి, అవసరమైన చోట అదనపు చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా గుర్తించిన నీటి నిల్వల ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు అవసరమైన యంత్రాలు,సిబ్బంది మరియు వనరులతో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని సూచించారు.రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని,నీటి నిల్వలు ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వర్షపు నీటి పారుదల మెరుగుపడేలా అవసరమైన నివారణ,ఉపశమన చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.సైబరాబాద్ వ్యాప్తంగా ప్రధాన నీటి నిల్వల ప్రాంతాల్లో మాన్సూన్ స్పందన బృందాలు,ఇంజినీరింగ్ అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది ఇప్పటికే అప్రమత్తంగా ఉండి నిరంతర తనిఖీలు,పర్యవేక్షణ చేపడుతున్నారు.వర్షాల సమయంలో ప్రజల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మరియు అత్యవసర పరిస్థితులకు వేగవంతమైన స్పందన అందించేందుకు పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు,ఇతర శాఖలతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేశారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ,వర్షాలకు సంబంధించిన ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు.

# హయత్ నగర్ లో డీసీపీ అనురాధ పర్యటన

వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు లేకుండా చూడాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 13 (ప్రజాజ్యోతి)** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాలను నెమరు వేసుకుంటూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించే మార్గాల్లో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ హయత్ నగర్ పోలీస్ లకు దిశా నిర్దేశం చేశారు. శనివారం హయత్ నగర్ కు విచ్చేసిన ఆమె హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డిలతో కలసి విజయవాడ జాతీయ రహదారి పుల్లారెడ్డి స్వీట్స్ షాప్ వద్ద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న నేపథ్యంలో డీసీపీ అనురాధ హయత్ నగర్ లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించుకునే బదులు అసలు సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎవరికి ఇబ్బందులు తలెత్తవన్నారు. కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి వర్షాలకి వరద నీరు చేరి సమస్య పెద్దగా తయారవుతుందని, అలాంటి ప్రాంతాలను గుర్తించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

# రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి,జూన్ 13 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని తలకొండపల్లి మండల కాంగ్రెస్ యువజన నాయకులు హైదరాబాదులో శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం తలకొండపల్లిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పై వారితో చర్చించినట్లు యువజననే తొలి పేర్కొన్నారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మరియు టూరిజం శాఖ మంత్రిని, నాగర్ కర్నూల్ ఎంపిని కలిసిన వారిలో తలకొండపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్,గట్టుఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొండలపల్లి ప్రశాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డే కిషన్,ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ తొండలపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ సందీప్ రెడ్డి బదిలీ నేపథ్యంలో ఘన సన్మానం



ఖైరతాబాద్,జూన్13(ప్రజాజ్యోతి) : ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సందీప్ రెడ్డి వృత్తిలో భాగంగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు ఘన సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్య ప్రశ్నించిందని.. కారు డ్రైవర్ ఆత్మహత్య

**- మరో యువతితో ఫోన్ సంభాషణే కారణమా?**



**చేవెళ్ల, జూన్ 13 (ప్రజా జ్యోతి):** మరో యువతితో ఫోన్‌లో మాట్లాడుతున్న విషయంపై భార్య ప్రశ్నించడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇక్కారెడ్డిగూడలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామానికి చెందిన మ్యాతరి చంద్రప్ప (70) కుమారుడు ప్రశాంత్ (32) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఇక్కారెడ్డిగూడలో భార్య రేణుకతో కలిసి నివాసం ఉంటున్నాడు. శనివారం ఉదయం సుమారు 7.30 గంటలకు ప్రశాంత్ మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులు చంద్రప్పకు తెలియజేశారు. దీంతో ఆయన వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనంతరం ప్రశాంత్‌ను చికిత్స నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తన కుమారుడు మరో యువతితో ఫోన్‌లో మాట్లాడుతున్న విషయాన్ని భార్య రేణుక ప్రశ్నించడంతో ప్రశాంత్ మనస్తాపానికి గురైనట్లు చంద్రప్ప పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com